www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -112 మంగళవారం 2 జూలై 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

# తుదిదశకు మంత్రివర్గ విస్తరణ

**ఏడో తేదీలోపే అమాత్యుల ప్రమాణాలు**
- **నేడు ఢిల్లీకి సీఎం, డిప్యూటీ సీఎం..**
- **ఆ క్రమంలోనే గవర్నర్తో సీఎం భేటీ**
- **పీసీసీకి మహేశ్ గౌడ్ లేదా మధుయాష్కీ?**
- **హెూం శాఖకు సీతక్క పేరు ప్రతిపాదన**



**హైదరాబాద్ జులై 01 ప్రజావినికిడి:**
అధికార పార్టీకి చెందిన ఎంతోమంది సీనియర్లు ఆశగా ఎదురు చూస్తోన్న మంత్రివర్గ విస్తరణ, పీసీసీ చీఫ్ నియామకంపై తుది చర్చలు జరిపి, వాటిని ఓ కొలిక్కి తెచ్చేందుకు వీలుగా ముఖ్యమంత్రి రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు. ఇందుకు సంబంధించి వారిరువురూ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జి దీపాదాస్ మున్షీతో ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపారు. ఆ సమాలోచనల ప్రకారం ఏఐసీసీకి ఒక నివేదికను పంపారు. దానికనుగుణంగా కాంగ్రెస్ పెద్దలు 'అర్హుల' జాబితాను కూడా సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈనెల ఏడు నుంచి ఆషాఢ మాసం ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ఆలోపే మంత్రివర్గ విస్తరణ చేపట్టాలని సీఎం నిర్ణయించారు. బుధ లేదా గురువారాల్లో విస్తరణ చేపట్టి, ఆ వెంటనే (ఈనెల ఏడులోపు) నూతన మంత్రులతో ప్రమాణ స్వీకారాలు చేయించాలని రేవంత్ భావిస్తున్నారు.

మిగతా 2లో.

# హైకోర్టులో కెసిఆర్‌కు ఎదురుదెబ్బ

## విద్యుత్ విచారణ కమిషన్ రద్దు పిటిషన్ కొట్టివేత



**హైదరాబాద్ జులై 01 ప్రజావినికిడి:**
తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఎదురుదెబ్బ తగిలింది.
విద్యుత్ విచారణపై వేసిన కమిషన్ ను రద్దు చేయాటంలూ కేసీఆర్ వేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ప్రభుత్వ వాదనలకు న్యాయస్థానం ఏకీభవించింది. విద్యుత్ అవకతవకలపై జ్యుడిషియరీ కమిషన్ విచారణపై కేసీఆర్ సవాల్ చేశారు. దీనిపై విచారించిన కోర్టు సోమవారం కేసీఆర్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వెలువరించింది. విద్యుత్ కొనుగోలు అవకతవకలపై జ్యుడిషియరీ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.కమిషన్ విచారణను కేసీఆర్ సవాల్ చేశారు. ఇరువైపుల వాదనలూ విన్న న్యాయస్థానం ప్రభుత్వ వాదనలను సమర్థిస్తూ కేసీఆర్ పిటిషన్‌ను కొట్టేసింది. హైకోర్టులో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై మూడు రోజుల ముందే వాదనలు ముగిశాయి. అయితే ఆ రోజున హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి జారీ చేసిన నోటీసులు రద్దు చేయాలని కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. అసలు కేసీఆర్ పిటిషన్‌కు విచారణ అర్హత ఉందా లేదా అనే దానిపై వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. ఈ ఏడాది మార్చి 14న జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నేతృత్వంలో యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్‌గఢ్-తెలంగాణ మధ్య విద్యుత్తు కొనుగోలు ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై విచారణ సంఘాన్ని నియమించింది. కమిషన్ ఏర్పాటు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కేసీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని ఇవాళ హైకోర్టు కొట్టివేసింది.




2లో.

# ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురు

# హిందువుల పేరుతో హింస

**లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ బిజెపి, ఆర్ఎస్ఎస్, ప్రధాని మోడీపై రాహుల్ శివతాండవం**



**న్యూఢిల్లీ:ప్రజావినికిడి:**
రాష్ట్రపతి ప్రసంగానికి ధన్య వాద తీర్మానం సందర్భంగా అధికారపక్షంపై పదునైన విమర్శ లదాడి చేశారు. వివిధ అంశాలను స్పృశిస్తూ ఒంటికాలిపై లేచారు. హిందూయిజం, అయోధ్య, మోడీ వ్యవహారశైలి, జిఎ స్‌టి, నీట్ తదితర అంశాలపై వాడివేడి వాదన వినిపించారు. గత ఎన్నికల్లో దేశమంతా ఏకమై రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించిందన్నారు. విపక్షంలో ఉండడమే గర్వంగా సంతోషంగా ఉందన్నారు.

మిగతా 2లో.

# కాంగ్రెస్‌లో చేర్చుకున్న ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించండి

సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్



2లో.

---

ప్రజావినికిడి దిన పత్రిక లో ప్రచురించిన కథనాలతో


# అక్రమ నిర్మాణాలపై.. కదిలిన మున్సిపల్ అధికారులు..

## టౌన్ ప్లానింగ్ సిబ్బంది..

ప్రజా వినికిడి EFFECT



**మల్లంపేట్ మద్రాస్ రామచంద్ర కాలనీలో.. మున్సిపల్ కూల్చివేత**
**ప్రజావినికిడి కథనానికి స్పందించిన కమిషనర్ కె.సత్యనారాయణ..**
**కమిషనర్ ఆదేశాలతో అక్రమ నిర్మాణం కూల్చివేత..**



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
దుండిగల్ మున్సిపల్ పరిధి మల్లంపేటలో మున్సిపల్ అధికారులు కూల్చివేతలు చేపట్టారు..ప్రజా వినికిడి దినపత్రికలో అక్రమ నిర్మాణాలకు అడ్డగా దుండిగల్ మున్సిపల్...! అన్న వార్త కథనానికి మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణ స్పందించారు. కమిషనర్ ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది సోమవారం మదాసు రామచంద్ర కాలనీలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. తాతారావు అనే వ్యక్తికి చెందిన అక్రమ నిర్మాణం గ్రామపంచాయతీ అనుమతుల పేరిట జి ప్లస్ ఫైవ్ అక్రమ నిర్మాణం విషయంలో లావణ్య అనే మహిళ తమకు గ్రామపంచాయతీ అనుమతులు ఉన్నాయని మున్సిపల్ అధికారులకు చెప్పడం గమనార్హం...ఏదేమైనా పలు పత్రిక లో వచ్చిన వరుస కథనాలకు కమిషనర్ ఆదేశాలతో అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. మల్లంపేటలో వరుస కూల్చివేతలు ఉంటాయని...అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని కమిషనర్ సత్యనారాయణ తెలిపారు.



# తుదిదశకు మంత్రివర్గ విస్తరణ

**(మొదటి పేజి తరువాయి)**
అందులో భాగంగానే ఆయన సోమవారం రాష్ట్ర గవర్నర్ రాధకృష్ణన్ను కలిసినట్టు సమాచారం. సీఎం, డిప్యూటీ సీఎం%ౌ% ఢిల్లీ విమానమెక్కనున్న నేపథ్యంలో మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు, కూర్పులు, పీసీసీ నూతన చీఫ్పై ఊహాగానాలు జోరందుకున్నాయి. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం పాత్రికేయులతో ఇష్టాగోష్టి సందర్భంగా చేసిన వ్యాఖ్యలు కూడా వాటికి బలాన్ని చేకూర్చే విధంగా ఉన్నాయి. క్యాబినెట్ విస్తరణలో ఈసారి సామాజిక పొందికలు కీలకం కానున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముగ్గురు బీసీలకు మంత్రి పదవులిచ్చారు. అందువల్ల ఈసారి తమకు నాలుగు బెర్తులివ్వాలం టూ కాంగ్రెస్లోని బీసీలు సీఎం రేవంత్ను కోరుతున్నారు. ఆ ప్రకారంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరి (మక్తల్), నీలం మధు (మెదక్ నుంచి ఇటీవల ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు), కురుమ సామాజిక వర్గానికి చెందిన బీర్ల ఐలయ్య (ప్రభుత్వ విప్), రజక సామాజిక వర్గానికి చెందిన వీర్లపల్లి శంకర్ (షాద్నగర్) ఆయా బెర్తులకు పోటీ పడుతున్నారు. మంత్రివర్గంలో ప్రస్తుతం కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ ఇద్దరూ బీసీలుగా ఉన్నారు. అందువల్ల మిగతా రెండు పదవులు ఎవరికి దక్కనున్నాయనేది వేచి చూడాలి. వీరితోపాటు లంబాడ సామాజిక వర్గానికి చెందిన బాలు నాయక్ (చీఫ్ విప్) కూడా మంత్రి పదవిని ఆశిస్తున్నారు. భవిష్యత్ రాజకీయ అవసరాల దృష్ట్యా వీరిలో ఎవరికి బెర్త్ దక్కుతుందనేది చూడాలి. ఇక భువనగిరి ఎంపీ సీటును గెలిపించిన కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి, నిజామాబాద్ జిల్లా నుంచి సీనియర్ ఎమ్మెల్యే సుదర్శన్రెడ్డి, ఆదిలాబాద్ నుంచి పార్టీకి విధేయుడిగా ఉన్న ఎమ్మెల్యే ప్రేమ్సాగర్రావుకు మాత్రం ఇప్పటికే మంత్రి పదవులు ఖాయమైనట్టు సమాచారం. మరోవైపు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు హోం శాఖ దక్కే అవకాశాలు పుష్కలంగా కనబడుతున్నాయి. అయితే ఆమెకు ఆ రెండు శాఖలు ఇస్తారా..? లేక పంచాయతీరాజ్ తీసేసి హోం శాఖనే అప్పజెపుతారా..? అనేది సీఎం నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. గత డిసెంబరులో ఖమ్మం జిల్లాతోపాటు పక్కనున్న వరంగల్లోనూ హస్తం పార్టీని భుజానేసుకుని గెలిపించిన మంత్రి పొంగులేటి కూడా హోం శాఖపై కన్నేసినట్టు సమాచారం. రంగారెడ్డి జిల్లాకు చెందిన సీనియర్ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కూడా క్యాబినెట్లో బెర్త్ కోసం ఎదురు చూస్తున్న నేపథ్యంలో రేవంత్ వీరందర్నీ ఎలా సమన్వయ పరుస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఇక అత్యంత కీలకమైన పీసీసీ అధ్యక్ష పదవిని ఇప్పటికే బీసీలకు ఖాయం చేసినట్టు గాంధీ భవన్ వర్గాలు తెలిపాయి. ఎమ్మెల్సీగా ఉండి వర్కింగ్ ప్రెసిడెంట్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మహేశ్కుమార్ గౌడ్ పేరు ఆ పదవికి దాదాపు ఖరారైంది. అయితే ఇతర సామాజిక వర్గాలకు చెందిన నేతలు మాత్రం మహేశ్కు బదులు మాజీ ఎంపీ, సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ పేరును ప్రతిపాదిస్తున్నారు. ఈ పరిస్థితిని కూడా ప్రస్తుత పీసీసీ అధ్యక్షుడైన రేవంత్ అధిగమించాల్సి ఉంటుంది. ఇటీవల అలకబూనిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా పీసీసీ చీఫ్ పదవి కావాలని అడుగుతున్నప్పటికీ ప్రస్తుత పరిస్థితుల్లో అది సాధ్యం కాదంటూ సీఎం, ఏఐసీసీ పెద్దలు ఆయనకు నచ్చజెప్పినట్టు వినికిడి. జీవన్రెడ్డి ఎమ్మెల్సీ పదవీకాలం కూడా మరో ఐదారు నెలలే ఉండటంతో అది ముగియగానే ఏదో ఒక కార్పొరేషన్కు ఆయన్ను ఛైర్మన్ను చేస్తారని సమాచారం.

### గవర్నర్తో సీఎం రేవంత్ భేటి..

రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్తో ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు, ఆ సందర్భంగా ప్రతిపాదించబోయే పలు రకాల బిల్లులు, నామినేటెడ్ ఎమ్మెల్సీల భర్తీ, మంత్రివర్గ విస్తరణ తదితరాంశాలపై వారిరువురూ చర్చించినట్టు తెలిసింది. సీఎం వెంట ఆయన సలహాదారుడు వేం నరేందర్రెడ్డి కూడా ఉన్నారు.
సీఎంతో యంగోన్ కార్పొరేషన్ సీఈవో భేటి
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో యంగోన్ కార్పొరేషన్ సీఈవో, చైర్మెన్ కిహాక్ సంగ్ బృందం భేటీ అయింది. సోమవారం హైదరాబాద్లోని సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు కూడా పాల్గొన్నారు

# యువతకు దిక్సూచి సుభాష్ చంద్రబోస్

**ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి.. కొత్తకోటలో సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఆవిష్కరణ..**

**హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు..**





ప్రజావినికిడి,(షాద్ నగర్):
దేశ యువతకు దిక్సూచిగా నిలిచిన మహోన్నత వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. ఉమ్మడి జిల్లాలోని దేవరకద్ర నియోజక వర్గంలోని కొత్తకోట మండల పరిషత్ ప్రాంగణంలో ఎంపీపీ గుంతా మౌనిక మల్లేష్ ఆధ్వర్యంలో శుభాష్ చంద్రబోస్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సి నవీన్ కుమార్ రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అలాగే దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కార్యక్రమంలో ఉద్దేశించి మాట్లాడారు. సుభాష్ చంద్రబోస్ , భారత స్వాతంత్ర్య ఉద్యమం యొక్క అత్యంత ప్రముఖ నాయకులలో ఒకరని, తన శక్తివంతమైన నినాదాలు అలాగే ఉత్తేజకరమైన ప్రసంగాలతో లెక్కలేనన్ని వ్యక్తులను ప్రేరేపించిన ఒక ప్రభావవంతమైన శక్తి అని అన్నారు. బ్రిటీష్ వలస పాలన నుండి భారతదేశాన్ని విముక్తి చేయడంలో అచంచలమైన నిబద్ధతతో, స్వేచ్ఛా మరియు ఐక్య భారతదేశం కోసం అతని దృష్టిని సంగ్రహించే అనేక రకాల నినాదాలు అనుసరించేలా చేసిందని అన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ పాలక వర్గం ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని సన్మానం చేశారు. దేవరకద్ర ఎంపిటిసిలు, కౌన్సిలర్లు,జడ్పిటిసిలు మరియు మాజీ సర్పంచ్ లు,బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేర్చుకున్న ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించండి



జగిత్యాల,జులై 01 ప్రజావినికిడి:
కాంగ్రెస్ పార్టీ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ ధ్వజమెత్తారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారాస ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. "పార్టీ మారినవాళ్లను రాళ్లతో కొట్టి చంపాలని గతంలో రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీ ఫిరాయించిన వెంటనే సభ్యత్వం కోల్పోయేలా పాంచ్ న్యాయ్ పేరుతో ప్రణాళికలో చేర్చామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే పార్టీలో చేర్చుకున్న ఆరుగురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలి. అప్పుడు ప్రజలే సమాధానం చెబుతారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలిచ్చి గద్దెనెక్కి ఆరు నెలలు దాటినా.. ఒక్క హామీ నెరవేర్చలేదు. రుణమాఫీ చేయలేదు..ఉద్యోగాలు ఇవ్వలేదు.. రైతుభరోసా, మహిళలకు సాయం అందించలేదు. ప్రజలు నిలదీస్తారని, కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో ముసలం పుడుతుందని ఒక్కో ఎమ్మెల్యేను ఎత్తుకుపోతూ.. భారాస పని ఖతమైందని వదంతులు పుట్టిస్తున్నారు. గాంధీ ఆసుపత్రిలో నిరాహార దీక్షకు దిగిన మోతీలాల్‌ను పరామర్శించేందుకు వెళ్లిన కాంగ్రెస్ ఎమ్మెల్సీని ప్రజలు తరిమికొట్టారు. స్థానిక సంస్థలు, శాసనసభ ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఎగిరేది గులాబీ జెండాయే. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను భారాస కార్యకర్తలు, కవిత కష్టపడి గెలిపిస్తే.. తన సొంత అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లోకి వెళ్లారు.
ఆయన క్రషర్ ఆగొద్దట.. వియ్యంకుడికి బిల్లులు రావాలట..! దమ్ముంటే ఆయన తన పదవికి రాజీనామా చేసి ప్రజల వద్దకు రావాలి. గడ్డిపోచ లాంటి ఎమ్మెల్యే పోయారు.. గడ్డపార లాంటి కార్యకర్తలు పార్టీలోనే ఉన్నారు" అని కేటీఆర్ అన్నారు. కార్యక్రమంలో భారాస జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జి.రాజేశంగౌడ్, ఎమ్మెల్సీ ఎల్.రమణ, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జడ్పీ ఛైర్‌పర్సన్ దావ వసంత, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురు




న్యూ దిల్లీ, **జులై 01 ప్రజావినికిడి:**
: దిల్లీ హైకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురైంది.
దిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ ఆశలపై దిల్లీ హైకోర్టు నీళ్లు చల్లింది. ఆమె బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన ధర్మాసనం బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. కవిత దాఖలు చేసిన రెండు బెయిల్ పిటిషన్లనూ కోర్టు తిరస్కరించింది. లిక్కర్ స్కామ్ విచారణలో భాగంగా కవితను ఇప్పటికే ఈడీ, సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ జరిపి తీర్పు వెలువరించారు. ఈడీ, సీబీఐ వాదనలను పరిగణనలోకి తీసుకుని కవితకు బెయిల్ ఇవ్వడానికి న్యాయమూర్తి నిరాకరించారు. ఈ కేసులో ఆమెను మార్చి 15న ఈడీ, ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా కవిత ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. ఈడీ, సీబీఐ కేసులో అరెస్టై.. తీహార్ జైల్లో ఉన్న కవిత ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన రెండు బెయిల్ పిటిషన్లపై విచారణ జరిగింది. ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలో కవిత సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది.దిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టయి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. ఈడీ, సీబీఐ కేసుల్లో తనకు బెయిల్ నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ కవిత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కవిత దాఖలు చేసిన రెండు పిటిషన్లను దిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ, ఈడీ, సీబీఐ కేసుల్లో మే 6న కవిత బెయిల్ పిటిషన్లను ట్రయల్ కోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. మరోవైపు ఢిల్లీ లిక్కర్ పాలసీ ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయని పేర్కొంటూ బెయిల్ నిరాకరించింది. మార్చి 16న లిక్కర్ పాలసీ ఈడీ కేసులో, ఏప్రిల్ 11న సీబీఐ కేసులో కవిత అరెస్టయిన సంగతి తెలిసిందే.కవిత ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలులో ఉన్నారు. పీఎంఎల్ఏ సెక్షన్-19 ప్రకారం.. కవిత అరెస్ట్ చట్ట విరుద్ధమని, ఆమె రూ.100 కోట్లు చెల్లించినట్లు ఎక్కడా ఆధారాలు లేవని ఆమె తరపు న్యాయవాది కోర్టులో గట్టిగా వాదించారు. ఈ మేరకు ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని ఈడీ, సీబీఐలకు కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈడీ .. సీబీఐ వాదనలతో ఏకీభవించిన ఢిల్లీ హైకోర్టు కవిత బెయిల్ పిటిషన్లను తిరస్కరించింది.

# హిందువుల పేరుతో హింస ప్రోత్సహిస్తున్నారు

**(మొదటి పేజి తరువాయి)**
శివుడి ఎడమ చేతి వెనక త్రిశూలం ఉం టుంది.త్రిశూలం హింసకు చిహ్నం కాదు కనుకే శివుడికి వెనక పైపు ఉంటుంది. హింసకు చిహ్నమైతే శివుడి కుడిచేతి లోనే ఉం డేది. చాలా మంది ఒక చిహ్నాన్ని వ్యతిరేకిస్తారు. ఆ చిహ్నమే అభయ ముద్ర. అదే కాంగ్రెస్ పార్టీ గుర్తు. భయం లేకుండా జీవించేందుకు అభయ ముద్ర అవసరం. బిజెపి, ఆర్ఎస్ఎస్, మోడీఅ మాత్రమే హిందూ సమాజం కాదు. అన్ని మతా లు ధైర్యం, అహింసా, నిర్భయత సందేశాలను ఇస్తున్నాయి
శ్రీరాముడి జన్మ స్థలం అయోధ్య బిజెపికి గట్టి సందేశాన్నిచ్చింది. జనం భూములు బలవంతంగా లాక్కొని ఆలయాన్ని నిర్మించారు. అందుకు ప్రజలు ఎన్నికల్లో తగిన సమాధానం చెప్పారు. దానికి సాక్షం నా పక్కనే ఉంది(ఫైజాబాద్ ఎంపిని చూపిస్తూ..) ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా సంపన్నులు, కార్పొరేట్లను ఆహ్వానించిన మీరు అయోధ్య ప్రజలను మాత్రం పిలవలేకపోయారు.ద





### హిందువులను రాహుల్ అవమానించరు: సోదరుడికి ప్రియాంక మద్దతు

హిందువులను హింసావాదాలుగా రాహుల్ గాంధీ అభివర్ణించారంటూ బిజెపి చేసిన ఆరోపణను ఆయన సోదరి, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఖండించారు. తన సోదరుడు హిందువులను అవమానించలేదని, బిజెపిని, ఆ పార్టీ నాయకుల గురించి మాత్రమే ఆయన మాట్లాడారని ప్రియాంక వివరించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా సోమవారం తొలిసారి రాహుల్ గాంధీ ప్రసంగించిన అనంతరం తన తల్లి సోనియా గాంధీతో కలసి పార్లమెంట్ వెలుపలికి వచ్చిన ప్రియాంక విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ హిందువులను అవమానించబోరని చెప్పారు. ఆ విషయాన్ని ఆయన స్పష్టంగా చెప్పారని, తాను బిజెపి గురించి, ఆ పార్టీ నాయకుల గురించి మాత్రమే చెబుతున్నానని కూడా ఆయన అన్నారని ప్రియాంక చెప్పారు. అంతకుముందు లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ తమను తాము హిందువులుగా చెప్పుకునే వారు నిరంతరం హింసకు, విద్వేషానికి పాల్పడుతున్నారంటూ ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలపై అధికార పక్షం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోడీ సైతం కల్పించుకుంటూ యావత్ హిందూ సమాజాన్ని హింసావాదులుగా పేర్కొనడం తీవ్రమైన విషయమని అన్నారు. రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని హోం మంత్రి అమిత్ షా డిమాండ్ చేయగా తాను బిజెపి గురించి చెబుతున్నానని రాహుల్ స్పష్టం చేశారు. బిజెపి, ఆర్ఎస్ఎస్, లేదా మోడీ యావత్ హిందూ సమాజం కాదని ఆయన చెప్పారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 2 జూలై 2024

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అక్రమ వసూళ్లు..




**నిరుపేదలను పీక్కుతింటున్న రాబందులు.. - ప్రభుత్వ అనుమతి ఉన్నా... వీరి అనుమతి తప్పనిసరి..**

**నాయకుల ముసుగులో అక్రమ వసూళ్లు.. - పూర్తి కేటాయింపులు జరగనే లేదు... గద్దల్లా వాలారు...**

**మెయింటెనెన్స్ పేరిట ప్రతినెల రూ. 1000 వసూలు.. - సభ్యత్వం పేరుతో మరో రూ.1100 డిమాండ్..**

**ప్రభుత్వానికి కూడా ఇవ్వాల్సి ఉంటుందని మరో రూ.100 బాదుడు...**

ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి రేక్కడితే కానీ డొక్కాడని నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలని గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదల కోసం కేటాయించింది. అధికార పూర్వకంగా ధృవీకరణ పత్రాలు లబ్ధిదారులకు అందించినప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో కేటాయింపులు జరగదు.అయితే కొందరు నిరుపేదలు ఇంటి కిరాయి కట్టుకోలేని పరిస్థితులలో ఇక్కడికి వచ్చి నివాసం ఉంటున్నారు.దీంతో ఆ నిరుపేదలను కొందరు రాబందుల్లా పిక్కు తింటున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మెయింటెనెన్స్ పేరుతో, సభ్యత్వం పేరుతో అందిన కాడికి దండుకుంటున్నారు. దుండిగల్ మున్సిపల్ పరిధిలోని బహదూర్ పల్లి లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో గత కొన్ని నెలలుగా కొందరు వ్యక్తులు తమకు తామే నాయకులుగా ప్రకటించుకుని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇక్కడ స్థానికంగా ఉండే కొందరు మెయింటెనెన్స్ పేరుతో ఒక్కో ఇంటికి నుండి ప్రతినెల రూ.1000 రూపాయలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా సభ్యత్వం పేరుతో మరో రూ 1100. వసూలు చేస్తున్నట్లు సమాచారం.ప్రతి నెల ఆ నాయకులకు సులభంగా ఆదాయం వచ్చే విధంగా పావులు కదుపుతున్నట్లు సమాచారం.900 ఇండ్ల నుండి ప్రతి ఒక్కరి నుండి రూ.1000 రూపాయలు వసూలు చేస్తే, రూ 9 లక్షల రూపాయలు వసూలు అవుతుంది.ప్రతి నెల 9 లక్షల రూపాయలు ఖర్చు కాదు కదా... అని ప్రశ్నిస్తే, అడిగిన వారిని టార్గెట్ చేసి పలు ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం.8 బ్లాక్ లకు గాను 900 ప్లాట్లు నిర్మించారు. వీటిలో 780 ప్లాట్లను మాత్రమే పంపిణీ చేశారు. నగరంలోని ఇతర ప్రాంతాల వారికి కూడా ఇక్కడ ఇల్లు కేటాయించడంతో ఇక్కడ స్థానికేతరులే ఎక్కువగా ఉన్నారు. దీంతో ఇక్కడ స్థానికులు తామే నాయకులమని ప్రకటించుకుని ప్రతినెల మెయింటెనెన్స్ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇక్కడ ఎక్కువమంది స్థానికేతరులే కావడంతో ఈ నాయకులు చెప్పిందే వేదం చేసిందే కార్యంగా తయారయింది. ఇప్పటికే ఇక్కడ ఆ వ్యక్తులు నాయకుల ముసుగులో లక్షల్లో వసూళ్లు చేసినట్లు సమాచారం. సభ్యత్వం ముసుగులో అక్రమ వసూలు.. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో ఉన్నవారికి సభ్యత్వం తీసుకోవాలని అందుకు ఒక్కొక్క ఇంటి నుండి రూ.1100 రూపాయలు చెల్లించాలని ఆ నాయకులు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో 100 రూపాయలు ప్రభుత్వానికి వెళుతుందని చెప్పడం విడ్డూరంగా ఉంది. ఆ ఇళ్లలోకి పూర్తిస్థాయిలో లబ్ధిదారులు రాలేదు, కేటాయింపులు కూడా పూర్తి కాలేదు.ప్రభుత్వ అధికారులు కూడా ఇలాంటి చర్యలు చేపట్టలేదు.మరి నాయకుల ముసుగులో ఈ అక్రమ వసూళ్లు ఏంటని పలువురు బాధితులు ప్రశ్నిస్తున్నారు.ఈ ఇళ్లకు నీటి సరఫరాను, విద్యుత్ మీటర్లను తీసుకువచ్చామని చెప్పడం ఆశ్చర్యంగా ఉందని స్థానికులు వాపోతున్నారు.900 గృహాలను నిర్మించిన ప్రభుత్వం విద్యుత్, నీటి సరఫరా చేయలేదా...? అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. లబ్ధిదారులందరూ గృహప్రవేశాలు చేసిన తర్వాత ప్రతి నెల మెయింటెనెన్స్ వసూలు చేసిన,ఇంటికి రూ.1000 రూపాయలు వసూలు చేసిన రూ.9లక్షల రూపాయలు అవుతుందని, ప్రతినెల అంతా ఖర్చు ఎందుకు అవుతుందని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. అసలు అసోసియేషన్ లేదు..? కమిటీ లేదు..? కొందరు ప్రతి నెల ఈజీ మనీ కోసం చేస్తున్న ప్రయత్నంగా ఉందని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

### దుకాణాల అద్దె డబ్బులు ఎవరికి...?

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో నిర్మించిన దుకాణాల నుండి వచ్చే ఆదాయంతోనే మెయింటెనెన్స్ చేయాలని గతంలోని గత ప్రభుత్వం ప్రతిపాదించింది ప్రభుత్వం వద్ద ఖచ్చితమైన ప్రణాళిక ఉన్నప్పటికీ ఈ దొంగ నాయకులు అవి ఏమీ పట్టించుకోకుండా ప్రతి నెల మెయింటెనెన్స్ వసూళ్లకు సిద్ధం కావడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.గత ప్రభుత్వం నిరుపేదల నుండి మెయింటెనెన్స్ వసూలు చేయకుండా ఉండేందుకు అక్కడ వ్యాపార సముదాయాలను నిర్మించి,వాటి నుండి వచ్చే ఆదాయాన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల మెయింటనెన్స్ కు ఉపయోగించాలని ప్రతిపాదించింది.

### ఇక్కడ ఉండాలంటే ప్రభుత్వం అనుమతి ఇచ్చినా...
## వీరి అనుమతి తప్పనిసరి

ప్రభుత్వం లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్లలోకి వెళ్లాలంటే ముందుగా ఈ నాయకులు అనుమతి ఉండాల్సిందే.ఎవరైనా కొత్తగా వచ్చిన ఈ నాయకులను కలిసి వీరికి ఇవ్వాల్సింది ఇచ్చి ఇళ్లలోకి వెళున్నారు.ఒకవేళ లబ్ధిదారులు కొంతమంది ఇటీవల చనిపోగా,వారి పిల్లలు వారికి కేటాయించిన ఇల్లు లోకి ఉండేందుకు వాస్తే, మీరు ఎవరు..? అసలు లబ్ధిదారులు ఎక్కడున్నారు...? అని బెదిరించి తిరిగి పంపివేస్తున్నట్లు సమాచారం.మా అమ్మ ఇటీవల కాలంలో మరణించిందని కాళ్ల వేళ్ల పడి పెట్టుకున్న కనికరించడం లేదని తెలుస్తోంది. చాలామందిని వెనక్కి పంపిన సంఘటనలు చాలానే ఉన్నాయని అక్కడి స్థానికులు వాపోతున్నారు. లబ్ధిదారులపై వీళ్ల పెత్తనం ఏందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని, ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. మెయింటెనెన్స్, సభ్యత్వం పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తులపై సంబంధిత అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

---

## సిసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..**



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపేట్ 26వ వార్డులోని కేవీఆర్ వ్యాలీ కాలనీలో రూ.25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ,అనంతరం వార్డులో పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. వర్షాకాలం నేపథ్యంలో నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా పూర్తి చేయాలని నాణ్యతలో రాజీ పడొద్దు అని వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, పి.ఎన్.బి కాలనీ ప్రెసిడెంట్ లక్ష్మా రెడ్డి, కాలనీ సభ్యులు సురేష్,లక్ష్మి నారాయణ,సునీల్ కుమార్,ఉదయ్,కృష్ణా రావు,మహేష్, వెంకట్,దినాకర్,కిరణ్ రెడ్డి,ప్రభాకర్,బాలాజీ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొండన్న గూడకు ఆర్టీసీ బస్సును ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ప్రజావినికిడి,(షాద్ నగర్):కొండన్న గూడ గ్రామం వయా వెలిజర్ల గ్రామం మీదుగా వచ్చే ఆర్టీసీ బస్సును సోమవారం షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల జెడ్పీటీసీ సభ్యులు వెంకట్ రాంరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలరాజు గౌడ్,సీనియర్ నేతలు చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్,మాజీ ఎంపీటీసీ సభ్యులు వాద్యల నర్సింహా రెడ్డి, జె.సురేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నేతలు శ్రీనివాస్ రెడ్డి,జాంగారి జంగయ్య,జాంగారి రవి,సాకలి కృష్ణ,మట్ట వెంకటేష్ గౌడ్,కెవిఎం, నాగి సాయిలు,దాస్య నాయక్,సక్రు నాయక్, రవి నాయక్,సునీల్ రెడ్డి,మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ముఖ్య నాయకుల సమావేశం..

**కమిటీ హాల్ ప్రాంగణంలో మొక్కలు నాటిన గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి..**





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ సోమవారం సాయంత్రం 6 గంటలకు డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్- ఏ కమిటీ హాల్లో డివిజన్ బిజెపి ముఖ్య నాయకుల సమావేశం బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్యక్షతన జరిగింది.సమావేశ అనంతరం కమిటీ హాల్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి సింగారం మల్లేష్ మురళీకృష్ణ శ్రీనివాస్ రావు భరత్ నరేష్ గౌడ్ శివ పులి రాజు శివానందం మోనేష్ లక్ష్మణ్ విజయ్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.


## ప్రజావాణిలో పిర్యాదు స్వీకరించకుండా డిప్యూటీ కమీషనర్ అమర్యాదగా వ్యవహరించడం తగదు..

**సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్...**




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): గాజులరామరం డివిజన్ జగద్గిరిగుట్టలో రోడ్డు నెంబర్ 1లో నెలకొని ఉన్న రోడ్డు సమస్య ను పరిష్కరించాలని ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడానికివెళ్లిమాట్లాడుతుంటే ఫోటో తీసుకుంటున్నవిలేకరినిప్రశ్నించడం, మీరుబయటకి వెళ్ళండి అంటూ సీపీఐ నాయకులతో అమర్యాదగా మాట్లాడటం తగదని,కేవలం ఒక్కరితోనే కాకుండా ఇలాగ సమస్యల కోసం వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన వారితో కూడా ఇలాగే ప్రవర్తిస్తున్నారని అక్కడ కొంతమంది సీపీఐ నాయకత్వానికి చెప్పడం జరిగింది.ఇప్పటికైనా డిప్యూటీ కమిషనర్ వారి తీరు మార్చుకొని వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, శ్రీనివాస్,సహదేవ్ రెడ్డి,ప్రభాకర్,ఇమామ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కె.పి.వివేకానంద సమక్షంలో పుట్టినరోజు వేడుకలు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ 130 - సుభాష్ నగర్ డివిజన్ పార్టీ సీనియర్ నాయకులు అడప శేషు,125 - గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేస్ -2 సంక్షేమ సంఘం అధ్యక్షులు వీరారెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో గాజులరామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, చిన్న చౌదరి,బాబీ చౌదరి,వంశీ, సమ్మయ్య యాదవ్, పద్మజా రెడ్డి,కటింగ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం..

**డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్..**



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు సోమవారం డిప్యూటీ మేయర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్టు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు సత్వరమే పరిష్కరిస్తామన్నారు.

## శాశ్వతమైన రెవిన్యూ అధికారిని నియమించండి..

**కలెక్టర్ కి ప్రజావాణిలో సీపీఐ వినతి..**



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ మండలానికి మండల రెవెన్యూ అధికారి లేకపోవడం వల్ల ప్రజలకు కులం,స్థానికత ఇతరత్రా పత్రాలు సకాలంలో లభించడం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ,అలాగే మండలంలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని కావున వెంటనే ఇంచార్జ్ తో కాకుండా రెగులర్ ఎమ్ ఆర్ ఓ ను నియమించాలని కోరారు.దీనికి కలెక్టర్ స్పందిస్తూ రెండు రోజుల్లో ఎమ్ ఆర్ ఓ వస్తారని లేనిపక్షంలో కొత్తవారిని నియమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,సీపీఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్, శ్రీనివాస్,సహదేవ్ రెడ్డి,ఇమామ్,ప్రభాకర్ లు పాల్గొన్నారు.

# నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి..

### -దుర్గం సంతోష్ (డీఎస్ నేత) నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి..



ప్రజావినికిడి, (చెన్నూర్):జూలై 01,
చెన్నూర్ మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నేతకానీ మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి ఎంపీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మరియు నామినేటెడ్ పదవుల్లో రాజ్యసభ ఎమ్మెల్సీ వంటి పదవుల్లో మా నేతకాని కులస్తులకు అవకాశం కల్పించాలని స్థానిక విలేకరుల సమావేశంలో నేతకాని యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్ (డీఎస్) నేత కోరారు.అలాగే మా నేతకాని సోదరులు సాగు చేసుకున్నటువంటి పొడు భూములకు హక్కు పత్రం కల్పించి పట్టాలు ఇవ్వాలని కోరడం జరిగింది.

## డిజిటల్ గదుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..






ప్రజావినికిడి,(ఎల్బీనగర్): హస్తినపురం డివిజన్ పరిధిలోని నందనవనం నందు ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మూసానగర్) నందు 9వ తరగతి అలాగే డిజిటల్ గదుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,ఇక్కడ ఉన్న అంగన్వాడీ మరొక చోటుకు మార్చాలని తెలిపారు.అలాగే ఇట్టి స్కూల్ బిల్డింగ్ మీద ఒక రేకుల షేడ్డు వేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరారు.అలాగే గతంలో మంజూరు అయిన అదనపు అంతస్థుల నిర్మాణం చేపట్టాలని కోరారు.అలాగే అదనపు సిబ్బందిని నియమించాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,వచ్చే సంవత్సరం నుంచి ఇక్కడ పదవ తరగతి ప్రారంభం అవుతుంది అని చెప్పడానికి చాలా గర్వంగా ఉందని తెలిపారు.గతంలో ఇట్టి స్కూల్ ఆవరణలో రెండు అంతస్తుల నిర్మాణనికి గతంలో నిధులు మంజూరు చేయించడం జరిగింది అని అతి త్వరలో అట్టి నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే ఇట్టి స్కూల్ నందు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.అదనపు సిబ్బందిని నియమించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుజాత నాయక్,మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్,డివిజన్ అధ్యక్షులు సత్యంచారి,మహిళా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి,శ్రీనివాస్ యాదవ్,అనిత,నాగిరెడ్డి,మధు,కిట్టు,అరుణ్ మరియు ప్రిన్సిపాల్ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ నందు జరిగిన రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
సోమవారం రోజు వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ నందు జరిగిన రివ్యూ సమావేశంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాస్పిటల్ సిబ్బంది పలు సమస్యలను సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.దానిలో భాగంగా హాస్పిటల్ ఆవరణలో నూతన బి.టీ.రోడ్డు నిర్మాణం,లిఫ్ట్ సౌకర్యం,డయాలసిస్ సేవలు మెరుగుపరచడం,మంచినీటి సౌకర్యం,అలాగే కొన్నిచోట్ల డ్రైనేజీ పైప్ లైన్స్ పగిలిపోవడం జరిగింది అనితెలిపారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే లిఫ్ట్ సౌకర్యం గురించి అధికారులచే మాట్లాడడం జరిగింది అని,అలాగే డయాలసిస్ సేవలు మెరుగుపరచడం జరుగుతుంది అని తెలిపారు.నూతన మంచినీటి సౌకర్యం,రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.హాస్పిటల్ నందు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి,మాజీ కార్పొరేటర్లు జిట్టా.రాజశేఖర్ రెడ్డి,కొప్పుల విఠల్ రెడ్డి,సాగర్ రెడ్డి,డాక్టర్ హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిబిఆర్ టీం..సభ్యులు..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
అరేజింగ్ గ్రూప్ అధినేత చంద్రశేఖర్ వివాహ వార్షికోత్సవ అలాగే వారి కుమారుడు పుట్టిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిబిఆర్ టీం సభ్యులు మాట్లాడుతూ, ఎల్లప్పుడూ మీరు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామని అలాగే సంస్థ అభివృద్ధికై మరింత కృషి చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని అలాగే ఇతరులకు ఉపాధి హామీ ఇస్తూ ఉండాలని మనసారా కోరుకుంటున్నామని ఈ పుట్టినరోజు సందర్భంగా తెలియజేస్తున్నామని గుమ్మడి వెంకటరెడ్డి మీడియా ద్వారా తెలిపారు.ఈ కార్యక్రమంలో అనంతరెడ్డి గుమ్మడి వెంకట్ రెడ్డి,బిక్షం రెడ్డి జగదీష్,సుధాకర్ రెడ్డి, మహేష్, ఆంజనేయులు,టీమ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు, నేతకానీ మహర్ సంక్షేమ సంఘం విన్నపం





ప్రజావినికిడి, (చెన్నూర్): జూలై 01:
మంచిర్యాల జిల్లా కలెక్టర్ ద్వారా నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ.తెలంగాణ రాష్ట్ర నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞాపన చేశారు.రాష్ట్ర తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు.2024 లోక్ సభ ఎన్నికల సమయంలో నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని.మీరు మాకు మాట ఇచ్చారు.ప్రస్తుతము ఎవరిని అడుగకుండానే తెలంగాణలో 16 సామాజిక వర్గాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన సంగతి విధితమే.కావున ముఖ్యమంత్రి,మంచి మనసున్న మహనీయులు.మీరు మాకు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే.1.నేతకని కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి బడ్జెట్ కేటాయింపులో 1000 కోట్లు నిధులు కేటాయించాలి.2.హైదరాబాద్ వేదికగా నేతకాని కుల భవనం 5- ఎకరాల స్థలం కేటాయించి,10 కోట్ల నిధులతో వెంటనే నిర్మించాలి.3.నేతకాని సామాజిక వర్గాన్ని గుర్తించి నామినేట్ పదవుల్లో అవకాశం కల్పించాలి.4.పోడు వ్యవసాయం చేస్తున్న మా నేతకాని సామాజిక వర్గానికి,వెంటనే పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి.5.నేతకాని కులస్తుల ప్రత్యేక పండుగలు,పొలాల అమావాస్య,అలాగే దీపావళి బతుకమ్మ ఉత్సవాలను రాష్ట్ర పండుగలుగా గుర్తించి, 3 రోజులు సెలవు దినాలుగా ప్రకటించాలి. మంచిర్యాల జిల్లా కలెక్టర్ ద్వారా మా యొక్క విజ్ఞాపనను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగలరని, మనస్ఫూర్తిగా కలెక్టర్ గారిని ప్రార్థిస్తున్నాము.ఈ కార్యక్రమంలో గోళ్ల రాజమలు రాష్ట్ర అధికార ప్రతినిధి,కళలి నర్సయ్య రాష్ట్ర ఉపధ్యక్షుకు,గోమాస రాజాం రాష్ట్ర కార్యదర్శి,రాష్ట్ర యువజన అధ్యక్షులు అనపర్తి యువరాజ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సంతోష్,రాష్ట్ర నాయకులు పెరుగు తిరుపతి,సల్లూరి మహేష్ ,కొండగొర్ల శ్రీనివాస్,కళలి భీమయ్యా,రమాటేంకి రాజా లింగు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# జన్మనిచ్చేది అమ్మ... ప్రాణం పోసేది వైద్యుడు..

### మానవ మనుగడలో డాక్టర్ల పాత్ర మరువలేనిది..

### వైద్యుడు అంటే 24 గంటలు వైద్య వృత్తిలో ఉంటూ ఒక నిండు ప్రాణాన్ని కాపాడే వారినే డాక్టర్ అంటారు..

### శ్రీ మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శివా రెడ్డి...






ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):

హైదరాబాద్ నిజాంపేట్ కెఎన్ఆర్ కాలనీలోని శ్రీ మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ లో ప్రపంచ వైద్యుల దినోత్సవాని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్థోపెడిక్ డాక్టర్ బి రమేష్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అఖిలేష్ కుమార్,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శివారెడ్డి, అడ్మిన్ డాక్టర్ దీప్తి పాల్గొని హాస్పిటల్ లో పనిచేసే డాక్టర్స్ కు సిబ్బందికి మెమెంటల్ అందించి కేక్ కట్ చేసి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హాస్పిటల్ ఆవరణలో బ్లడ్ డొనేషన్ క్యాప్ నిర్వహించగా అధిక సంఖ్యలో పాల్గొన్న యువతీ యువకులు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ,ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో ఏ వ్యక్తి కైనా ఉత్తమ చికిత్సను అందించి పేషంట్ ను కాపాడటంలో డాక్టర్లు ఎప్పుడు ముందుంటారని అన్నారు.జన్మనిచ్చేది అమ్మ అయితే ప్రాణం పోసేది వైద్యుడనే నానుడి ఉందని, తదనుగుణంగా డాక్టర్లు 24 గంటలు వైద్య వృత్తిలో ఉంటూ పగలనక రాత్రనక కష్టపడుతూ కరోనా లాంటి ప్రాణాంతక రోగాలు వచ్చినప్పుడు కూడ తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడింది వైద్యులే అన్నారు.వైద్యమనది ఒక వ్యాపారంగా కాకుండా ప్రజలకు సేవ చేసే భాగ్యంగా భావించి వైద్య వృత్తిలో కొనసాగాలని వారు పిలుపునిచ్చారు.పెద్దపెద్ద ప్రైవేట్ ఆస్పత్రులలో జరిగే చికిత్స మాదిరిగానే తమ శ్రీమీనాక్షి గ్లోబల్ ఆస్పత్రిలో కూడా మంచి వైద్య చికిత్సను అందించడం జరుగుతుందని అన్నారు.తమ హాస్పిటల్ లో అత్యాధునిక వసతులతో అతి తక్కువ ఫీజ్ తో నాణ్యమైన వైద్యాన్ని అందించడమే తమ లక్ష్యమని అందులో భాగంగానే శ్రీమీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ ని స్థాపించి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్థోపెటిక్ డాక్టర్ బి.రమేష్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్. అఖిలేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.శివారెడ్డి,అడ్మిన్ డాక్టర్.దీప్తి ఇతర వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిసిన "నా రెడ్ కో కూకట్ పల్లి జోన్" నూతన కార్యవర్గ సభ్యులు...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో "నా రెడ్ కో కూకట్ పల్లి" జోన్ నూతన కార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద ని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలతో రియల్ ఎస్టేట్ రంగం దేశంలోనే అతివేగంగా అభివృద్ధి చెంది పెట్టుబడులకు స్వర్గధామంగా నిలిచిందని,రానున్న రోజుల్లో కూడా రియల్ ఎస్టేట్ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నానన్నారు. అనంతరం నా రెడ్ కో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కాబడిన మేక శివరాంప్రసాద్ ని శాలువాతో సత్కరించారు. అదేవిధంగా నా రెడ్ కో కూకట్పల్లి జోన్ నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే కె.పి. వివేకానంద శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో నా రెడ్ కో కూకట్ పల్లి జోన్ అధ్యక్షులు పి. శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మక్కెన వెంకటేశ్వరరావు, ముఖ్య సలహాదారులు జి.రామ స్వామి, ప్రధాన కార్యదర్శి టీ. భాస్కర్ రావు, సంయుక్త కార్యదర్శి వై. సుశీల్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి కే.వెంకట్ రావు,కోశాధికారి పీవీకే.భగవాన్, సభ్యులు కె. సుబ్బారావు,ఎం. సుధాకర్ రెడ్డి,పి. ప్రభాకర్ రెడ్డి,డి. వెంకటేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# పల్లెలకు పరుగులు తీయనున్న ఎలక్ట్రిక్ బస్సులు




**హైదరాబాద్ జులై 01 ప్రజావినికిడి:**
పల్లెలకు ఇక ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు తీయనున్నాయి. ఆర్టిసి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఎలక్ట్రిక్ బస్సులు నడుపుతున్న విషయం తెలిసిందే. ఇక ఎలక్ట్రిక్ బస్సు సర్వీసును రాష్ట్రవ్యాప్తంగా నడపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవలే హైదరాబాద్ విజయవాడ మధ్య ప్రయోగాత్మకంగా గరుడ ప్లస్ క్యాటగిరిలో పది ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టిసి నడిపింది. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఎలట్రిక్ బస్సులను ప్రారంభించాలని యోచిస్తోంది.దీంతో పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, సూపర్ లగ్జరీ కాటగిరీలలో తెలంగాణ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ బస్సులు నడవనున్నాయి. కొత్తగా 450 ఎలక్ట్రిక్ బస్సులు రాష్ట్రానికి రానున్నాయని, మరో వారం రోజుల తర్వాత దశలవారీగా ఈ బస్సులు రోడ్డెక్కనున్నాయని తెలిపింది. హైదరాబాద్ నుండి నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, సూర్యాపేట మధ్య కొత్త ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తాయని తెలుస్తోంది. నేషనల్ ఎలక్ట్రిక్ బస్ కార్యక్రమం కింద తెలంగాణకు 450 బస్సులు మంజూరైనట్లు ప్రభుత్వం తెలిపింది.



# యాప్‌ల ద్వారా నో పే

**హైదరాబాద్ జులై 01 ప్రజావినికిడి:**
గుగుల్ పే, ఫోన్‌పే, పెటిఎం, అమెజాన్ వంటి థర్డ్‌పే యాప్స్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారా%ౌ%? అయితే ఈ నెల నుంచి ఆ చెల్లింపులకు ఇక ఫుల్‌స్టాప్ పడింది. తెలంగాణలోని విద్యుత్ వినియోగదారులు ఇక టిజిఎస్‌పిడిసిఎల్ వెబ్‌సైట్, లేదా మొబైల్ యాప్ ద్వారా మా త్రమే విద్యుత్ బిల్లుల చెల్లించాలని సూచించింది. ఈ మేరకు టిజిఎస్‌పిడిసిఎల్ విద్యుత్ వినయోగదారులకు ట్విట్టర్ ఖాతా ద్వారా తెలిపింది. ట్విట్టర్ లో ప్రియమైన వినియోగదారులా రా, ఆర్‌బిఐ ఆదేశాల ప్రకారం, సర్వీస్ ప్రొవైడర్లు అనగా ఫో న్‌పే, పెటిఎం, అమెజాన్ పే, గుగూల్‌పే, బ్యాంకులు జూలై 1 నుండి టిజిఎస్‌పిడిసిఎల్‌కు సంబందించిన విద్యుత్ బిల్లులను అంగీకరించడం నిలిపివేశాయని తెలిపింది.అందువల్ల, వినియోగదారులందరూ టిజిఎస్‌పిడిసిఎల్ వెబ్‌సైట్, లేదా టిజిఎస్‌పిడిసిఎల్ మొబైల్ యాప్ ద్వారా నెలవారీ కరెంట్ బిల్లు చెల్లింపులను చేయవలసిందిగా అభ్యర్థించబడింది అని రాసుకొచ్చింది. కాగా గతంలో ఈ విద్యుత్ బిల్లులు గ్రామాల్లోని కరెంట్ ఆఫీస్ కి వెళ్లి చెల్లించేవారు. తర్వాత ఈ-సేవ, మీ-సేవలు అందుబాటులోకి వచ్చాక.. ఆన్ లైన్ సెంటర్లకు వెళ్లి చెల్లించడం మొదలు పెట్టారు. టెక్నాలజీ మరింత పెరిగాక ఆన్ లైన్ సర్వీస్ ప్రొవైడర్లు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు విద్యుత్ బిల్లులు సహా ఇతర బిల్లులు ఇంటి వద్ద నుంచే చెల్లించే సదుపాయం ఉంది. ఇటీవల సవరించిన ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం ఆన్ లైన్ సర్వీస్ ప్రొవైడర్లు విద్యుత్ బిల్లులను అంగీకరించడం నిలిపివేశాయి. దీంతో ఇప్పటినుంచి విద్యుత్ బిల్లులు కేవలం విద్యుత్ శాఖ కు చెందిన యాప్ ల ద్వారా లేదా నేరుగా విద్యుత్ శాఖకు చెందిన ఆఫీస్ ల వద్ద మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.

# ధన్వంతరి అనుభవ వైద్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్స్ డే కార్యక్రమానికి హాజరైన కొలుకుల జగన్..



**ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):**
వైద్యుల దినోత్సవం (డాక్టర్స్ డే) ను పురస్కరించుకొని జగద్గిరిగుట్ట ధన్వంతరి అనుభవ వైద్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం జగద్గిరిగుట్టలోని కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్లు కొలుకుల జగన్ మంత్రి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు కార్పొరేటర్ చేతుల మీదుగా కేక్ కట్ చేపించి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి ఎంతో ఉన్నతమైనదన్నారు. వైద్యులను దేవునితో సమానంగా చూడడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ముఖ్యంగా ప్రజలకు ఎల్లవేళలా పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న ఆర్.ఎం.పి ,పి.ఎం.పి డాక్టర్ల కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు,విష్ణువర్ధన్, రవికుమార్, రాము,శోభన్ బాబు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి బస్సుల్లో డిజిటల్ సేవలు

**హైదరాబాద్ జులై 01 ప్రజావినికిడి:**
ఆర్‌టిసి బస్సుల్లో డిజిటల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. చిల్లర సమస్యను అధిగమించేందుకు డిజిటల్ చెల్లింపులు విధానాన్ని ప్రవేశ పెట్టే యోచనలో తెలంగాణ ఆర్‌టిసి ఉంది. ఇప్పటికే హైదరాబాద్, బండ్లగూడ డిపోలోని కొన్ని బస్సుల్లో ఈ డిజిటల్ పేమెంట్స్ విధానం విజయవంతంగా అమలవుతోంది. దీన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని అధికారులు యోచిస్తున్నారు. డిజిటల్ పేమెంట్ కోసం ఇంటెలిజెంట్ టికెట్ ఇష్యూ మిషన్ పేరుతో ఐటిమ్స్‌ను ప్రవేశ పెట్టింది. బండ్లగూడలోని బస్సులతోపాటు సుదూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో దీన్ని 3 నెలలుగా అమలు చేస్తున్నారు. అక్కడ ప్రయోగం విజయవంతం కావడం, వేరే సమస్యలు రాకపోవడం, చిల్లర బాధలు కూడా తీరడంతో తెలంగాణ వ్యాప్తంగా దీన్ని ప్రవేశ పెట్టాలని భావిస్తున్నారు. ప్రయాణికుడి వద్ద నగదు లేకపోయినా కార్డు, ఫోన్‌పే, గూగుల్ పే లాంటి పేమెంట్స్ యాప్ ద్వారా బస్సులో టికెట్ తీసుకోవచ్చు. ఇలా చేస్తే ఇకపై చిల్లర సమస్య అనేదే ఉండదు.మహాలక్ష్మి పేరుతో మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉచిత ప్రయాణం మరింత సౌకర్యవంతంగా సాగేలా చర్యలకు ఉపక్రమిస్తోంది. ఇప్పటికే ఆధార్ కార్డు చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. దీనిని మరింత సులభతరం చేసేందుకు ఆర్‌టిసి యోచిస్తోంది. ఉచిత ప్రయాణం లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయాలని ఆర్‌టిసి నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఉచిత ప్రయాణ లబ్ధిదారులకు ఈ స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు వివిధ వర్గాలకు అందజేస్తున్న బస్ పాస్ మాదిరిగానే ఈ మహాలక్ష్మి పథకానికి సంబంధించిన స్మార్ట్ కార్డులు కూడా జారీ చేస్తారు. వీటిని కూడా మరింత స్మార్ట్ గా మార్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి.

# ఆజాద్ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్




**ప్రజావినికిడి,(అంబర్ పేట్):**
అంబర్ పేట డివిజన్ ఆజాద్ నగర్ లో అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానికంగా ఉన్నటువంటి సమస్యలలో లో వాటర్ ప్రెషర్,విద్యుత్ సమస్యలను పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అంబర్పేట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాఫర్,పార్టీ నాయకులు రహీంముస్తఫా, హమీద్,అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ‘నీట్’ రద్దుకు రాజ్‌భవన్ ముట్టడి యత్నం

**-ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సహా 120 మంది అరెస్టుకౌన్సెలింగ్‌కు నిరసనగా 6న రాష్ట్ర బంద్‌కు పిలుపు**

**- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో రాజ్‌భవన్ ముట్టడికి వెళ్తున్న విద్యార్థి సంఘాల నాయకులు**




**హైదరాబాద్ జులై 01 ప్రజావినికిడి:**
నీట్ పరీక్షను రద్దు చేయాలనే డిమాండ్‌తో రాజ్‌భవన్ ముట్టడికి విద్యార్థి సంఘాల ఐక్య కమిటీ చేసిన ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సహా 120 మందిని అరెస్టు చేశారు. ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, వీజేఎస్, ఏఐపీఎస్‌యూ, పీవైసీ, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, వైజేఎస్ సంఘాల ప్రతినిధులు సంయుక్తంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో... నెక్లెస్ రోడ్డు మీదుగా వెళ్లి రాజ్‌భవన్ ముట్టడించాలని నిర్ణయించుకున్నారు.
సోమవారం మధ్యాహ్నం విద్యార్థి సంఘాల ప్రతినిధులు కొందరు ఒక బృందంగా ఇందిరాగాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ పోలీసులు ఉండటంతో... ఖైరతాబాద్ ఫ్లైఓవర్ వైపు పరుగులు తీశారు. పోలీసులూ వారి వెంటపడి పట్టుకున్నారు.
పీడీఎస్‌యూ నేత గడ్డం శ్యామ్... బస్సు తలుపులను బాదారని కొందరు పోలీసులు వాహనంలోకి వెళ్లి చేయిచేసుకున్నారని ఆందోళనకారులు ఆరోపించారు. అనంతరం రెండో బృందం వచ్చినప్పుడు యువతులను అరెస్టు చేసి, తీసుకెళ్తున్న పెట్రోలింగ్ వాహనం ఎక్కిన ఏఐవైఎఫ్ నాయకుడు సత్యప్రసాద్... జెండా పట్టుకుని నినదిస్తుండగా వెనక్కి పడిపోవడంతో వాహనం ముందు అద్దం పగిలింది.మొత్తంగా 120 మందిని అరెస్టు చేసి గోషామహల్ ఠాణాకు తరలించిన పోలీసులు, సాయంత్రం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ మాట్లాడుతూ... “నీట్‌లో అవకతవకలు బహిర్గతమైనా కేంద్రం ఆ పరీక్షను రద్దు చేయకుండా మౌనం వహించడం దుర్మార్గం. తెలంగాణ నుంచి 70 వేలకు పైగా విద్యార్థులు పరీక్ష రాశారు.
వారి సమస్యను వివరించేందుకు సమయం అడిగినా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పందించలేదు. గవర్నర్‌కు వినతిపత్రం ఇవ్వాలని అనుమతి కోరినా నిరాకరించారు. అందుకే రాజ్‌భవన్ ముట్టడికి నిర్ణయించాం. ఇప్పటికీ కేంద్రం స్పందించకుంటే ధర్నాచౌక్ వద్ద మహా దీక్ష చేస్తాం” అని హెచ్చరించారు. అనంతరం నీట్ కౌన్సెలింగ్‌ను రద్దు చేయాలనే డిమాండ్‌తో ఈనెల 6న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి.

# ఘనంగా స్టేట్ బ్యాంక్ దినోత్సవం




**హైదరాబాద్ జులై 01 ప్రజావినికిడి:**
దేశ వ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ 69వ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే హైదరాబాద్లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బిఐ) కార్యాలయంలోనూ పలు సామాజిక కార్యక్రమాలను చేపట్టారు.
బ్యాంక్ దినోత్సవం సందర్భంగా పలు చోట్ల చెట్లను నాటడంతో పాటుగా పలు కాంపిటీషన్లో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. అదే విధంగా ఎస్బిఐ ఎల్హెచ్ఒలో డాక్టర్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణలో తమకు 2 కోట్ల మంది ఖాతాదారులు ఉన్నారన్నారు. రాష్ట్రానికి లీడ్ బ్యాంక్గా ఉండటంతో పాటుగా తమకు 1321 శాఖలు ఉన్నాయన్నారు. బ్యాంక్ డే సందర్భంగా ఐదు ఎన్జిఒలకు దాదాపు రూ.50 లక్షల వరకు విలువ చేసే వాహనాలను అందజేశారు. సహృదయ ఓల్డ్ ఏజ్ హోం, హెవెన్స్ హోమ్ సొసైటీ, వివేకనంద సంఘం, సత్య హరిచంద్ర ఫౌండేషన్, చెరిష్ ఫౌండేషన్లకు మద్దతును అందించారు.

# ఈ నెల 6న కలుద్దాం!


**: రేవంత్ రెడ్డికి చంద్రబాబు లేఖ**

**హైదరాబాద్ జులై 01 ప్రజావినికిడి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం లేఖ రాశారు. ఇరు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న విభజన అంశాలను పరిష్కరించుకుందామని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇందుకు ఈ నెల 6న హైదరాబాద్‌లో సమావేశమవుదామని ప్రతిపాదన చేశారు.రాష్ట్ర విభజన జరిగి పదేళ్లయినా చాలా సమస్యలు అలాగే ఉన్నాయని... ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల ముఖాముఖి సమావేశాలతోనే ఇవి పరిష్కారమవుతాయని ఏపీ సీఎం ఆ లేఖలో పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు సహకారాన్ని పెంపొందించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిన విభజన హామీలను ఆ లేఖలో ప్రస్తావించారు. ఇచ్చిన విభజన హామీల పరిష్కారం కోసం కలిసి చర్చించుకోవడమే మంచిదన్నారు. పరస్పర సహకారం... తెలుగు ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుందన్నారు. పునర్విభజన చట్టం ప్రకారం ఎన్నో సమస్యలు పరిష్కారం కావాల్సి ఉన్నప్పటికీ ఆలస్యమవుతోందన్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి అంకితభావం, నాయకత్వం తెలంగాణ ప్రగతికి, అభివృద్ధికి తోడ్పడుతాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.ం



# ఊరమాస్‌గా రామ్ డబుల్ ఇస్మార్ట్

టాలీవుడ్ ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ డబుల్ ఇస్మార్ట్ పూరీజగన్నాథ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీలో కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీ నుంచి ఫస్ సింగిల్ ఫుల్ లిరికల్ వీడియో సాంగ్‌ను రిలీజ్ చేశారు. మేకర్స్ చెప్పినట్టుగానే మాస్ సాంగ్ ది ఇయర్‌గా ఈ పాట నిలవనుందని తాజా విజువల్స్‌తో క్లారిటీ ఇచ్చేస్తుంది పూరీ టీం. మాస్ మ్యూజిక్ జాతర ఉండబోతుంది.. వేచి ఉండండి.. అంటూ డబుల్ ఇస్మార్ట్ గెటప్‌లో స్టైలిష్‌గా నడుచుకుంటూ వెళ్తున్న రామ్ లుక్‌తో ఇప్పటికే ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇస్మార్ట్ శంకర్‌కు స్పీకర్ దద్దరిల్లిపోయే మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించిన మెలోడీ బ్రహ్మ మణిశర్మ మరోసారి అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేసినట్టు తాజా సాంగ్‌తో అర్థమైపోతుంది. డబుల్ ఇస్మార్ట్‌లో బాలీవుడ్ యాక్టర్ సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ధిమాక్కిరికిరి డబుల్ ఇస్మార్ట్ అంటూ ఇప్పటికే లాంచ్ చేసిన టీజర్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో హక్కులను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ సొంతం చేసుకుంది. ఇస్మార్ట్ ఈజ్ బ్యాక్.. ఈ సారి డబుల్ ఇంపాక్ట్.. అంటూ పూరీ టీం ఇప్పటికే శక్తిమంతమైన త్రిశూలంతో డిజైన్ చేసిన పోస్టర్‌లో రామ్ స్టైలిష్ గాగుల్స్ పెట్టుకొని, భుజంపై గన్ పెట్టుకొని ధమ్కీ ఇస్తూ అభిమానులకు పూనకాలు తెప్పిస్తున్నాడు.




# సుధీర్ బాబు పాన్ ఇండియా సూపర్ న్యాచురల్ థ్రిల్లర్

హిట్, ఫెయిల్యూర్ టాక్‌తో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్నాడు సుధీర్ బాబు . జ్ఞానసాగర్ ద్వారకా డైరెక్షన్‌లో నటించిన హరోంహర ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రానికి మిశ్రమ స్పందన వచ్చింది. త్వరలోనే ఓటీటీలో కూడా స్ట్రీమింగ్ అయ్యేందుకు రెడీ అవుతోంది. కాగా ఇప్పుడు సుధీర్ బాబు కొత్త సినిమా వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈ యాక్టర్ తాజాగా పాన్ ఇండియా సినిమాకు సంతకం చేశాడు. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి వెంకట్ కల్యాణ్ (డెబ్యూ) దర్శకత్వం వహిస్తున్నాడు. అద్భుతమైన స్టోరీలైన్‌తో కొత్త స్టాండర్డ్ విజువల్ ఎఫెక్ట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు సమాచారం. రుస్తుం, టాయ్‌లెట్ ఏక్ ప్రేమ్ కథ, ప్యాడ్, పారి లాంటి నేషనల్ అవార్డు విన్నింగ్ సినిమాలను నిర్మించిన ప్రేర్నా అరోరా ఓ లీడింగ్ స్టూడియోతో కలిసి తెరకెక్కిస్తుండటం అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. తాజా టాక్ ప్రకారం పాపులర్ బాలీవుడ్ హీరోయిన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తుండగా.. త్వరలోనే ప్రకటన కూడా ఉండబోతున్నట్టు బీటౌన్ సర్కిల్ ఇన్ సైడ్ టాక్. 2025 మార్చిలో శివరాత్రి కానుకగా సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ స్క్రిప్ట్, జోనర్ కోసం నేను ఏడాదికిపైగా అన్వేషణలో ఉన్నాను. ఈ విషయాన్ని మా ప్రేక్షకులతో పంచుకోవడానికి సంతోషిస్తున్నా. ప్రేరణ అరోరా, మా అంకితభావంతో కూడిన బృందం ప్రపంచ స్థాయి సినిమా అనుభవాన్ని మీకు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తన ఎక్సయిట్‌మెంట్‌ను తెలియజేశాడు సుధీర్ బాబు.





# కన్నప్పకు కవచం కానున్న కల్కి విజయం

మంచు విష్ణు హీరోగా భారీ స్థాయిలో తెరకెక్కుతున్న కన్నప్ప విడుదల తేదీ ఇంకా ఖరారు చేయకపోయినా ఈ ఏడాదిలోనే రిలీజ్ చేయాలని చూస్తున్నారు. క్యామియోనే అయినప్పటికి భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ డివోషనల్ గ్రాండియర్ కు ప్రభాస్ ఇమేజ్ పెద్ద ఎత్తున ఉత్తరాది రాష్ట్రాల్లో మార్కెట్ సృష్టిస్తుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఇటీవలే వచ్చిన కన్నప్ప టీజర్ మీద సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన కనిపించింది. కేవలం విష్ణుని మాత్రమే రివీల్ చేసి ప్రభాస్, అక్షయ్ కుమార్ తదితరులను చూపించకుండా తెలివిగా కట్ చేశారు. కొంత ట్రోలింగ్ జరగడం వేరే విషయం. కన్నప్పలో ప్రభాస్ మరీ తక్కువ లెన్త్ లో ఉండడని, కావల్సిన నిడివిలో అడగ్గానే నటించాడని లాంచ్ ఈవెంట్ లో విష్ణు చెప్పడం గుర్తే. కల్కి 2898 ఏడి సాధించిన విజయం డార్లింగ్ ఇమేజ్, బ్రాండ్ రెండింటిని ఇంకా పైకి తీసుకెళ్లింది. దీంతో ఈ సక్సెస్ ని కన్నప్పకు అనుకూలంగా వాడుకోవడం మీద మంచు టీమ్ దృష్టి పెట్టాలి. ముఖ్యంగా ప్రభాస్, మోహన్ లాల్ లాంటి స్టార్లు ఉన్నారనే విషయాన్ని ప్రమోషన్ల ద్వారా బలంగా రిజిస్టర్ చేయగలిగితే ఓపెనింగ్స్ కి ఎలాంటి లోటు ఉండదు. పైగా ఈవెంట్లకు వీళ్ళందరూ అతిథులుగా వస్తారు కాబట్టి దేశవ్యాప్తంగా మీడియా అటెన్షన్ ఉంటుంది. ఇప్పుడు కన్నప్ప చేయాల్సింది రిలీజ్ ని ఫిక్స్ చేసుకుని దానికి తగ్గట్టు సరైన పబ్లిసిటీ ప్లాన్ ని డిజైన్ చేసుకోవడం. సలార్, కల్కిలాగా చేయకపోయినా ఇబ్బందేమీ లేదని అనుకోవడానికి లేదు. ఎందుకంటే ఇది ప్రభాస్ మూవీ కాదు. మంచు విష్ణు సినిమా. ఇన్ని వందల కోట్లు ఖర్చు పెట్టినప్పుడు అది సరైన రీతిలో జనాలకు చేరేలా చూసుకోవాలి.


# ఆ ఇద్దరి కోసమే కల్కి చేశాను

తెలుగు సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు కలిగిన హీరోలలో విజయ్ దేవరకొండ ఒకరు. ఈయన ఇప్పటివరకు ఎన్నో సినిమాలలో నటించి తనకంటూ టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒక మంచి గుర్తింపును సంపాదించుకున్నాడు. ఇకపోతే తాజాగా ఈ నటుడు రెబల్ స్టార్ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన కల్కి 2898 %ూణ% సినిమాలో ఓ చిన్న పాత్రలో నటించాడు. ఈయన ఈ సినిమాలో నటించింది చిన్న పాత్రలోనే అయినప్పటికి ఈ పాత్ర ద్వారా ఈ సినిమాకు మంచి క్రేజ్ వచ్చింది. ఇకపోతే తాజాగా విజయ్ దేవరకొండ పాత్రికేయులతో మాట్లాడాడు. అందులో భాగంగా ఈయన కల్కిసినిమా గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను చెప్పాడు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ ... కల్కిసినిమానాగ్ అశ్విన్ , ప్రభాస్ అన్న కోసమే చేశాను. కల్కి మూవీలో నేను చేసింది చిన్న పాత్ర అయినప్పటికీ దానికి జనాల నుండి మంచి రెస్పాన్స్ లభిస్తుంది. ఈ సినిమా అద్భుతమైన టాక్ ను తెచ్చుకొని సూపర్ సాలిడ్ కలెక్షన్లను వసూలు చేస్తుంది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంటుంది అని విజయ్ దేవరకొండ చెప్పుకొచ్చాడు. ఇకపోతే విజయ్ తన కెరియర్ ప్రారంభం అయిన సమయంలో నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాలో ఓ కీలకమైన పాత్రలో నటించాడు. ఈ మూవీ ద్వారా ఈయనకు మంచి గుర్తింపు లభించింది.



# మృణాల్ గ్లామర్‌కి ఒక లెక్క ఉందంతే..!

సీతారామం తో తెలుగు తెరకు పరిచయమైన మృణాల్ ఠాకూర్ బాలీవుడ్ లో తనకున్న బోల్డ్ ఇమేజ్ కి దూరంగా ఇక్కడ సినిమాలు చేస్తుంది. సీతారామం, హాయ్ నాన్న రెండు సినిమాలు చేసి రెండితో హిట్లు అందుకున్న మృణాల్ ఠాకూర్ ఓ పక్క సినిమాలతో పాటు గ్లామర్ షోలో రెచ్చిపోతుంది. ముఖ్యంగా ఫోటో షూట్స్ తో అడ్డు గోడలను చెరిపేసి అమ్మడు చేస్తున్న రచ్చ అంతా ఇంతా కాదు. మృణాల్ ఫోటో షూట్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. కెరీర్ లో సినిమాలతో పాటు ఫోటో షూట్స్ తో కూడా మెప్పిస్తుంది అమ్మడు. లేటెస్ట్ గా ఫేస్ మేగజైన్ కోసం మృణాల్ క్రేజీ ఫోటో షూట్ చేసింది. ఆ ఫోటో షూట్ చూసిన వారెవరైనా మృణాల్ గ్లామర్ కి ఫిదా అవ్వకుండా ఉండలేరు. తెర మీద నటిగా తనని తాను ప్రూవ్ చేసుకుంటూ వస్తున్న అమ్మడు ఫోటో షూట్ అంటే చాలు గ్లామర్ షోతో రెచ్చిపోతుంది. ఆమె చేస్తున్న ఈ షో ఆమెకు మరింత మైలేజ్ వచ్చేలా చేస్తుంది. ఫేస్ మేగజైన్ కోసం మృణాల్ చేసిన ఈ క్రేజీ ఫోటో షూట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. దేవరకొండ హీరోతో చేసిన ది ఫ్యామిలీ స్టార్ తో నిరాశపరచిన మృణాల్ రిజల్ట్ ఎలా ఉన్నా సినిమాలో అమ్మడి యాక్టింగ్ కి మంచి మార్కులే పడ్డాయి. తెలుగులో నెక్స్ట్ సినిమా డిస్కషన్స్ లో ఉన్నాయి. ఐతే బాలీవుడ్ లో మాత్రం మృణాల్ ఠాకూర్ కి తను కోరుకుంటున్న ఆఫర్లు రావట్లేదు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613